

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
బుధవారం | 23 జులై 2025


## హరిహర వీరమల్లు విజయోత్సవం కావాలని ఎమ్మెల్యే పూజలు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ భువనేశ్వరీ శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి, శివాలయంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, జనసేన నాయకులతో కలిసి హరిహర వీరమల్లు సినిమా విజయవంతం కావాలని పూజలు నిర్వహించారు. మంగళవారం, సోమేశ్వర స్వామి ఆలయ అర్చకులు నిర్వాహకులు ఎమ్మెల్యేకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,నాయకులతో కలిసి ఆలయం చుట్టూ ప్రదర్శన చేశారు. స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం. అమ్మవారి మండపంలో మంత్రోత్సల నడుమ ఎమ్మెల్యేకి శాలువాలు కప్పి ఆశీర్వచనాలు అందజేశారు. స్వామి వస్త్రాన్ని అందజేయడంతో పాటు తీర్థప్రసాదాల వినియోగాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ హరిహర వీరమల్లు సినిమా జనసేన అధినేత రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సినిమాను విజయవంతం చేయాలని నిర్వహించక వర్గంలోని ఆలయాలను సందర్శిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ జనసేన కార్యకర్తలకు ప్రజలకు సినిమాకు స్వాగతం పలుకుతూ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అతి పురాతనమైన పాత్రలో నటిస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ప్రజల ఆదరణ అందాలని ఆ భగవంతున్ని మిగతా 2లో



# హంద్రీ నీవా సుజల స్రవంతి
# చంద్రబాబుతోనే సాధ్యం

- రాయలసీమకు కూటమి ప్రభుత్వం తోనే న్యాయం,,
- తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్ పనులు ప్రారంభించింది చంద్రబాబు అని పూర్తి చేసేది కూడా చంద్ర బాబే అని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.మంగళవారం పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ రాయలసీమ రైతాంగానికి ఉపయోగపడేలా ఫేజ్ 1,ఫేజ్2 రూపొందించారనీ, ఉమ్మడి రాష్ట్రం లో 13, 635 కోట్లకు అనుమతులు ఇచ్చిన ఘనత చంద్ర బాబు దే అని,జగన్ రెడ్డి హయాంలో 5 ఏళ్లలో 515 కోట్లు మాత్రమే ఖర్చు చేశారనీ, జగన్ హయాంలో బిల్లులు రాక పనులు ఆగి పోయాయనీ, జీవో నెంబర్ 30 ద్వారా దోచుకునే ప్రయత్నాలు సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అందరినీ నీ వాక్ కోసం 3873 కోట్లు ఖర్చు చేసిందనీ, రాయలసీమలోని నాలుగు జిల్లాలకు 6,02,500 ఎకరాలకు సాగునీరు లభిస్తుందనీ, 81 మండలాలలో 33 లక్షల మందికి తాగునీరు అందే అవకాశం ఉందనీ, 2014 నుండి 19 వరకు 12,441 కోట్లు ఖర్చు చేస్తే,వైసిపి హయాంలో 2011 కోట్లు ఖర్చు చేశారనీ, రాయలసీమను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని, అబద్దాలు చెప్పడం,ప్రజలను మభ్య పెట్టడమే జగన్ రెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అని, హంద్రీనీవా సుజల స్రవంతి పథకానికి ఎవరు ఏమి చేశారో స్పష్టమైన ఆధారాలు ఉన్నాయనీ, కూటమి ప్రభుత్వంలోనే చంద్రబాబు సారథ్యంలో పూర్తి చేసి అందరికీ ప్రజలందరికీ మేలు చేస్తాం అని,చంద్రబాబు చేతుల మీదుగా హంద్రీనీవా పూర్తి చేసి రాయలసీమ వాసులకు మంచి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి,ముళ్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,దాసరి కళాధర్,కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పరశురాం నాయుడు, సిద్ధిక్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మున్సిపాలిటీ పరిధిలో సుపరిపాలన తొలి అడుగు

-టీడీపీ బలోపేతం కోసం కార్యాచరణ,,

-ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం,,,

**రాజంపేట,మేజర్ న్యూస్:** నేటి నుండి రాజంపేట మున్సిపాలిటి పరిధిలో ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు, భవిష్యత్తులో అభివృద్ధి కార్యక్రమాలకు వేదికగా కొనసాగుతున్న సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో రాజంపేటపట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు ఆధ్వర్యంలో చేపట్టనున్నారు.మంగళవారం కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేక కార్యాచరణ సిద్ధంచేశారు. మున్సిపల్ పరిధిలో కేఎస్-ఎస్‌ల నమోదు, పార్టీ బలోపేతమే లక్ష్యంగా మిగతా 2లో





## జగన్ మోహన్ రాజు రాజంపేటకు సరైన నాయకుడు

- రాజంపేటలో టీడీపీ బలోపేతం అవుతుంది,,,
- కార్యకర్తలకు అండగా ఉన్న నాయకునికి అండగా ఉండాలి,,,
- వెంటనే ఇంచార్జిగా చమర్తినీ ప్రకటించండి,,,
- నాయకులు, కార్యకర్తలు కలిసి టీడీపీ జెండా ఎగరవేస్తాం
- చంద్రబాబుని కోరిన శివనారాయణ చౌదరి,,,

2లో

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

-తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** మీ సంక్షేమం మా బాధ్యత అంటూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గాంధీనగర్ నందు పర్యటిస్తూ కూచివారిపల్లె ఎంపీటీసీ ఖాదర్ బి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత మెరుగెలో పాలన అందించి 2029 మిగతా 2లో



సూర్య

www.suryaa.com

బుధవారం
23 జులై 2025

## 7వ చిన్న తరహా నీటి వనరుల గణన పక్కాగా చేపట్టాలి

## -తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి



**సంబేపల్లి మేజర్ న్యూస్:** మండల వ్యాప్తంగా 2023 24 ప్రాతిపదికగా 7 వ చిన్న తరహా నీటి వనరుల గణన పక్కాగా చేపట్టాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి తెలియజేశారు మంగళవారం ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో సహాయక గణాంక అధికారి షేక్ హుస్సేన్ సాహెబ్ తో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు 2023 24 ప్రాతిపదికగా భూగర్భ జలనీటి వనరులు బోర్లు బావులు గణన చేపట్టాలన్నారు ఉపరితలనీటి వనరులు చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు, పార్కులేషన్ ట్యాంకులు, ఫారం పాండవులు గణన చేపట్టాలన్నారు భూగర్భ జలం పెంచేందుకు ఉపయోగించ వలసిన వనరుల పైన గణన చేపట్టి ఏ వనరులు కింద 2023 24 లో ఎన్ని ఎకరాలు సాగు చేయటానికి వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలకు చేసిన ఖర్చులు వాటి రిపేర్లకు అయిన ఖర్చులను మొబైల్ యాప్ ద్వారా విఆర్వోలు సర్వే నంబర్ల ఆధారంగా ఏ ఒక్క వనరును వదలకుండా జియో ట్యాగ్ చేసి ఫోటోలను అప్లోడ్ చేయాలని పలు సూచనలను సలహాలను ఇచ్చారు ప్రతి ఒక్కరు తప్పకుండా చిన్న తరహా నీటి వనరుల గణన చేపట్టాలని తెలియజేశారు యాప్ వినియోగించే విధానంపై పలు సూచనలను సలహాలను అందజేశారు.

## హరిహర వీరమల్లు విజయోత్సవం కావాలని ఎమ్మెల్యే పూజలు



**(మొదటి పేజీ తరువాయి)** కోరుతున్నట్లు ఆయన తెలియచేశారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి ఆలయాల లో పూజలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, కొనిశెట్టి సుబ్బరాయుడు,కంచర్ల సుధీర్ రెడ్డి, పగడాల శివ, ఆనందలతేజ, మద్దూరి మన్మధ, రియాజ్, బీసీ నాయకుడు పెంచలయ్య, కొనిశెట్టి చక్రి, కావేరి అవినాష్, పవన్ రాజు, సువారపు హరిప్రసాద్, పెద్దం గారి సాయి, పొన్నారెడ్డి, మాదినేని రాజా, పసల శివ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సమ్మెట వీరాంజనేయ రాజు, రోడ్ల మోహన్, నాయన గోపాల్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**(మొదటి పేజీ తరువాయి)**ఎన్నికల్లో మరోసారి టిడిపి జెండా ఎగిరేల కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఖాదర్ బి, సీనియర్ నాయకులు గీతాంజలి రమణ, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, ముళ్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,దాసరి కళాధర్, పరశురాం నాయుడు, వెంకటేష్ నాయుడు, సురేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మున్సిపాలిటీ పరిధిలో సుపరిపాలన తొలి అడుగు

**(మొదటి పేజీ తరువాయి)**ప్రతి వార్డును టిడిపికి బలమైన నాయకులను తయారు చేసే దిశగా కూటమి ప్రభుత్వం అమలు చేసే పథకాలు, భవిష్యత్తులో ప్రజలకు జరిగే మేలు, మున్సిపల్ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సేవలపై సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు నాయకులు తెలియజేశారు.





బుధవారం నుండి మున్సిపాలిటీ పరిధిలో జరిగే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తో మున్సిపాలిటీలో అభివృద్ధితోపాటు సమస్యలకు పరిష్కారం చూపేలా ఉంటుందని నాయకులు తెలియజేశారు. ఇదే విషయంపై పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధి ధ్యేయంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కాకతీయ సేవా సమితి అధ్యక్షులు, టిడిపి నాయకులు శివ నారాయణ చౌదరి,దొంతం శివకుమార్, గుణకల చిన్న, దగ్గుపాటి రవి, సిద్ధిక్ , పరశురాం నాయకులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల పాపాలు పండుతున్నాయి

### -నాటి పరిపాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డందుకే నేడు జైలుకు

### -చట్ట ప్రకారం చర్యలు తప్ప ఎక్కడా కక్ష సాధింపులు లేవు

### -మద్యం కుంభకోణంలో రోజురోజుకు అనేక భాగోతాలు వెలుగుచూస్తున్నాయి

### -విలేఖల సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల రాజు

**వీరబల్లి, మేజర్ న్యూస్:** వైసీపీ నేతల పాపాలు ఒక్కొక్కటిగా పండుతున్నాయని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు .మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో అవినీతి, అక్రమాలు, దోపిడీలు, కబ్జాలు, దౌర్జన్యాలు యదేచ్ఛగా సాగించారని విమర్శించారు. నాడు వారి ప్రభుత్వంలో నరకాసుర పాలన సాగిందని, ప్రస్తుతం ఆ నాయకుల బాగోతాలు ఆధారాలతో సహా వెలుగులోకి వస్తున్నాయని, వారిని చట్ట ప్రకారం అరెస్టు చేస్తున్నారు తప్ప ఎక్కడా కక్ష సాధింపు చర్యలు లేవని పేర్కొన్నారు. రోజురోజుకు కొత్త కొత్త అక్రమాలు, అవినీతి కుంభకోణాలు వెలుగు చూస్తుండడంతో అనేకమంది ప్రజలు విస్తూపోతున్నారన్నారు. నేరాలు, ఘోరాలకు పాల్పడ్డ వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే కూటమి ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులపై నిందలు వేయడం తగదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో టిడిపి నాయకులు ఎటువంటి తప్పులు చేయకపోయినా అక్రమ అరెస్టు చేసి వేధించారన్నారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా, అర్ధరాత్రి గోడల దూకి సైతం కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తూ దమనకాండ కొనసాగించాలని విమర్శించారు. మద్యం కుంభకోణం



లో అనేకమంది బడా నేతలు, అధికారులు పాత్ర ఉన్నట్లు ఆధారాలతో సహా బయటపడుతున్నాయని చెప్పారు.తప్పు చేసిన వారికి మాత్రమే శిక్ష తప్పదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వై రామ్మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్ బాషా ,మాజీ సర్పంచ్ మల్లికార్జున,ధర్మారెడ్డి, లక్ష్మిరెడ్డి, వెంకట్రాం రెడ్డి ,ప్రసాద్ రాజు, భాస్కర్, రామకృష్ణంరాజు, పవన్ కళ్యాణ్, సాయి,రమణ,వినయ్, రామ్మోహన, గంగయ్య రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రాజు రాజంపేటకు సరైన నాయకుడు

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకులకు,కార్యకర్తలకు అండగా నిరంతరం తోడుగా ఉంటున్న చమర్తి జగన్ మోహన్ రాజు రాజంపేట టిడిపికి సరైన నాయకుడు అని,ఆయన ఆధ్వర్యంలో టీడీపీకి మంచి భవిష్యత్తు ఉందని అన్నమయ్య జిల్లా కాకతీయ సేవా సమితి అధ్యక్షులు, టీడీపీ నాయకులు గొల్లపూటి శివ నారాయణ చౌదరి తెలియజేశారు.అమరావతి లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ను గొల్లపూటి శివనారాయణ చౌదరి మర్యాద పూర్వకంగా కలిసి రాజంపేట టిడిపి పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గంలో చమర్తి జగన్మోహన్ రాజు నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న తీరు, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకు వెళ్తున్న తీరు, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్న తీరు గురించి వివరించినట్లు శివ నారాయణ చౌదరి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి రాజంపేట లో జగన్మోహన్ రాజు రూపంలో మంచి నాయకుడు దొరికారని, ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని నిజమైన టిడిపి కార్యకర్తలు అందిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారనీ, రాజంపేట ఇన్చార్జి నీ అధికారికంగా ప్రకటించకపోవడంతో నాయకులు కార్యకర్తలు తికమక పడుతున్నారని, ప్రస్తుతం రాజంపేటకు సంబంధించి అందరికీ అందుబాటులో ఉన్న చమర్తి జగన్మోహన్ రాజు ను అధికారిక ప్రకటన ద్వారా ఇన్చార్జిగా ప్రకటిస్తే పార్టీకి మేలు జరగడమే కాకుండా, రానున్న ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరవేసేందుకు నిరంతరం కృషి చేస్తామని, అలాగే నాయకులకు కార్యకర్తలకు కూడా మంచి జరుగుతుందని ఆయన తెలియజేశారు. పార్టీకి నమ్మకమైన నాయకులకు అవకాశం ఇస్తేనే పార్టీ కి మేలు జరుగుతుందని, అవకాశవాద నాయకులకు అవకాశం ఇస్తే అవసరం తీరితే వెళ్లిపోతారని అందుకే టీడీపీ కి నమ్మకమైన జగన్ మోహన్ రాజు లాంటి నాయకులకు తాము అంతా అండగా ఉంటామని ఆయన తెలియజేశారు.ఇదే విషయాన్ని అధినాయకునికి తెలియజేశామని శివన్నారాయణ చౌదరి తెలియజేశారు.ఇందుకు టీడీపీ అధినేత సానుకూలంగా స్పందించినట్లు తెలియజేశారు.





## హరిహర వీరమల్లు విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు



**రాజంపేట, మేజర్ న్యూస్** అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఊటుకూరు భువనగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద మంగళవారం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ హంగామా చేశారు.జనసేన పార్లమెంట్ సమన్వయ కర్త అత్తిగారి కృష్ణ ఆదేశాలతో బైక్ ర్యాలీ నిర్వహించి,లక్ష్మీ నరసింహ స్వామికి గజమాల సమర్పించి,అనంతరం హరిహర వీరమల్లు చిత్రం విజయవంతం కావాలని మూలవిరట్టుకు ప్రత్యేక పూజలు చేసినవారు.ఈ సందర్భంగా జనసైనికులు ఆలయ ప్రాంగణంలో 202 టెంకాయలు కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మండల సమస్యలపై సాయి లోకేష్‌ను కలిసిన బిజెపి నేతలు



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండలం బిజెపి నాయకులు రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి తో కలసి చుండుపల్లె బిజెపి నాయకులు జిల్లా పార్లమెంటు ఆఫీసు జిల్లా అధ్యక్షులు సాయి లోకేష ను కలిసి వివిధ అంశాలపై న, వివిధ సమస్య లపైన చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా ముఖ్యంగా అగ్రహారం నుండి బలిజపల్లి సామిసేనిగడ్డ రహదారి పనులుపై పంచాయతిరాజ్ ఏఈతో చర్చించినట్లు తెలిపారు. చుండుపల్లె నందు డ్రైనేజీ వ్యవస్థ, మరియు కెనరా బ్యాంక్ వద్ద నీరు చేరి ఇబ్బందులు కలగటం పై ఆరాతీసి దీని త్వరితగతిన సంభధిత అధికారులు ద్రుష్టి కు జిల్లా స్తాయి వారితో మాట్లాడుటకు, అలానే ముఖ్యంగా చుండుపల్లె రాయచోటి రెండు వరుసలు రహదారి ను, త్వరితగతిన పూర్తి చేసే విధంగా పైవారి ద్రుష్టి కు తీసుకుని త్వరగా జరిగే విధంగా సంభందిత అధికారులకు వివరించి యద్ధప్రాతి పధికన జరిగేవిధంగా సంభంధిత అధికారుల తో జరిగిన డిడిఆర్‌సి మీటింగ్ నందు కలెక్టర్ ని మరియు ఇన్చార్జ్ ని తో చర్చించడం జరిగింది.పనులు త్వరలో ప్రారిష్కారం అవుతుంది అని, సాయి లోకేష్ వ్యక్తం చేసారు.అతి త్వరలో అందరూ కలసి సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ ని కలవాలని తెలియజేసారు. కార్యక్రమంలో మండల మాజి అధ్యక్షులు నాగరాజ, సీనియర్ నాయకులు, సుబ్బరాజు, గోపాలరాజు, సుబ్బరామరాజు, వెంకట్రామ రాజు, యువ నాయకులు శివశంకర్. జిల్లా సీనియర్ నాయకులు సురేష్ రాజు పాల్గొన్నారు.

## పీలేరు శశి ఆర్థో హాస్పిటల్‌లో రోగి మృతి



**పీలేరు మేజర్ న్యూస్:** స్థానిక రూరల్ ఏరియా చిన్న గొట్టిగల్లు మండలం విద్యుత్ శాఖ ఏడి రామిరెడ్డి డ్రైవర్‌గా కేవిపల్లి మండలం చెందిన ఖాదర్ ఖాన్ (55) విధులు నిర్వహిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కిడ్నీ సమస్య ఉండడంతో తిరుపతి రోడ్డులోని శశి హాస్పిటల్ నందు వైద్యంకోసం ఆదివారం ఉదయం ఖాదర్ ఖాన్ హాస్పిటల్లో చేరి వైద్యం చేయించుకున్నారు. కిడ్నీలో రాళ్లు ఉండడంతో కోతలేని లేజర్ ఆపరేషన్ చేసి రాళ్లను తొలగించామని డాక్టర్ శశి భూషణ్ రెడ్డి తెలిపారు. అయితే వైద్యం జరిగి 24 గంటల వరకు రోగికి ఎలాంటి ఇబ్బందులు లేవని ఆరోగ్యంగా ఉన్నారని. అనుకోకుండా గుండెపోటు రావడంతో మరణం సంభవించిందని డాక్టర్ బి.శశి భూషణ్ రెడ్డితెలిపారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు ,ఒక కుమారుడు ఉన్నారు. మృతుని బంధువులు వైద్యులు నిర్లక్ష్యమే వల్లే ఖాదర్ ఖాన్ మృతి చెందాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. న్యాయం చేయాలని విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి పోలీసులను కోరిన కుటుంబ సభ్యులు.

## యల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కుడా చైర్మన్, ఎమ్మెల్యే





**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** శ్రీ యల్లమ్మ తల్లి జాతరను పురస్కరించుకొని ఓబులవారిపల్లి మండలంలోని మంగళంపల్లి గ్రామస్తులు ,సర్పంచ్ ఆహ్వానం మేరకు యల్లమ్మ తిరుణాల కార్యక్రమానికి నియోజకవర్గం టీడీపీ పార్టీ ఇంచార్జీ , కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ లు హాజరై భక్తులు, గ్రామ ప్రజలతో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు వీరికి ఘనంగా స్వాగతం పలికి పూలమాలలతో తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు. అనంతరం ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ ఈ గ్రామానికి నా మనసులో ప్రత్యేక స్థానం ఉంది. మీ అభివృద్ధికి నేను ఎప్పుడూ అంకితభావంతో పనిచేస్తాను. ఇటువంటి తిరణాల కార్యక్రమాలు మన పల్లె సాంస్కృతిని చాటి చెబుతాయి అని అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ జాతరల ద్వారా మన సంస్కృతిని సంప్రదాయాలు నిలుపుకోవచ్చునని అన్నారు. మంగళంపల్లి ప్రజల నుంచి మంచి ఆదరణ నాకు ఎంతో ఆనందం కలిగించింది. మీ అందరి ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు కూటమి నేతలు పెద్ద సంఖ్యలో నలుమూలల నుంచి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన ఎరువుల వాడకంతో మంచి దిగుబడి సాధించవచ్చు

### -జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు నిరంజన్ రెడ్డి




**సంబేపల్లి మేజర్ న్యూస్:** రైతులు వేరుశనగ సాగు లో చివరి దుక్కిలో జీవన ఎరువులు ట్రైకోడెర్మా, అజక్టో బ్యాక్టీరియా, అజోలేరుల్లం, పాస్ఫో బ్యాక్టీరియా వంటి జీవన ఎరువులువాడకంతో పంటలు ఆరోగ్యంగా పెరిగి మంచి దిగుబడి సాధించవచ్చు అని జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు కే నిరంజన్ రెడ్డి తెలిపారు మంగళవారం రౌతు గుంట గ్రామం కొండ కింద పల్లెలు వేరుశనగ పంటను %అటటఎ౬% నానో యూరియా జెడిఎ శివనారాయణ తో కలిసి పంటను పరిశీలించారు. ఒక ఎకరా 500 %ఎశ్రీ% నానో యూరియా పిచికారి చేసుకోవాలని తెలియజేశారు మండల వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ తో కలిసి గుట్టపల్లి ఎస్ సోమవారం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలను సలహాలను ఇచ్చారు. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు మేరకు పంటలను సేవ చేసుకొని పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రెడ్డి వెంకటరమణ రేణుక గ్రామ వ్యవసాయ అధికారులు సందీప్ కుమార్ రెడ్డి అంకిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద హమాలీలు నిరసన



**పీలేరు మేజర్ న్యూస్:** సివిల్ సప్లయిస్ హమాలీలకు ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలి.జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లయిస్ పాయింట్లలో పనిచేస్తున్న హమాలీలకు ఇరవై రోజులు దాటినా ఇంతవరకు జీతం చెల్లించలేదని.యూనిఫాం కుట్టు కూలి ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ , ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, సీపీఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ కోరారు సివిల్ సప్లయిస్ హమాలీలకు ప్రతి నెలా మొదటి వారంలోనే జీతాలు చెల్లించాలని కోరుతూ మంగళవారం పీలేరు సివిల్ సప్లయిస్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులకు ప్రతి నెలా జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతున్నదని, సివిల్ సప్లయిస్ డీటీలు మూడవ తేదీ లోపు బిల్లులు పెట్టాలని కోరారు డిటీలు బిల్లులు ఆలస్యగా పెట్టడం కారణంగానే జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమం లో నాగరాజు,సిద్ది రాజ, సుబ్రమణ్యం, మునిరత్నం,రత్నయ్య, కృష్ణయ్య,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం

### -అంగన్వాడి కార్యకర్తల విధివిధానాల గురించి వివరించిన సిడిపిఓ సుగుణ

**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు నందు అంగన్వాడి కార్యకర్తల విధివిధానాల గురించి అవగాహన కార్యక్రమాన్ని సిడిపిఓ సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగడి వారి కార్యకర్తలు పిల్లలకు కథల పుస్తకాలు ఫ్లాష్ కార్డులు అక్షరాలు వంటి వి అలవాటు చేయాలని అలాగే పిల్లలు చిన్న పెద్ద పదాలను గుర్తించే విధంగా అంగన్వాడి కార్యకర్తలు చొరవ చూపాలని అలాగే చిన్నపిల్లలకు అన్నం ఉండే ప్రాంతంలో కిచెన్ శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే వేషధారణ బొమ్మలను, కొన్ని ఆకారాలను చూడడం మొదలుకు వాటిని గుర్తించే విధంగా అంగన్వాడి కార్యకర్తలు చలో చూపాలని తెలిపారు. అనంతరం జిల్లా కోఆర్డినేటర్ రాహుల్ మాట్లాడుతూ పిల్లలు శారీరక అభివృద్ధి కొరకు కొన్ని ప్రత్యేకమైన ఆటలోను ఆడించాలని అలా ఆడించడం వల్ల శరీరక అభివృద్ధి పిల్లలు చెందుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి,సుశీల, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# వెహికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్లు మదనపల్లిలోనే మంజూరు చేయాలి



– ఎమ్మెల్యేకి ది మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ వినతి – సమస్యను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా హామీ

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ట్రాన్స్ పోర్ట్ వెహికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్లను మదనపల్లిలోనే మంజూరు చేయాలని కోరుతూ ది మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బి.కె.సుధాకర్ నాయుడు,సెక్రటరీ ఎస్. మహబూబ్ పీరాల ఆధ్వర్యంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరుక్ ఎదుట మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ది మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు స్పందిస్తూ మదనపల్లి ఆర్టీఓ ఆఫీసులో ఎటియస్ ద్వారా ఎఫ్సి చేయాలని కోరారు. మదనపల్లి ఏరియాలో చాలా వాహనాలు ఉన్నాయని స్థానిక రవాణా కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల ద్వారా ఫిట్నెస్ చేయించుకునే వారమని, ఇప్పుడు రాయచోటిలో ఎటియస్ సెంటర్ పెట్టడంతో అక్కడే ఫిట్నెస్ చేయించుకోవాలని నిబంధన ఆటో,కార్లు,లారీలు ఇతర వాహనములు వెళ్ళి ఫిట్నెస్ చేసుకోవాలంటే చాలా ఇబ్బంది పడాల్సి రావడంతోపాటు ఖర్చుతో కూడుకున్నద న్నారు. చాలా సమయం కేటాయించాల్సి వుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. మదనపల్లి నుండి రాయచోటి 75కిలో మీటర్లు దూరం ఉందన్నారు. అక్కడ సరైన వసతులు లేవని కావున మదనపల్లిలోనే ఫిట్నెస్ చేయమని అభ్యర్థిస్తున్నా మన్నారు. దీనిపై ఇప్పటికే మదనపల్లి సబ్ కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి విన్నవించడం జరిగిందని గుర్తు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ లారీ ఓనర్లు సమస్యను రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రానున్న మూడు రోజుల్లో విజయవాడకు వెళుతున్నానని అక్కడ కమిషనరుతో మాట్లాడి మదనపల్లిలో యధావిధిగా ఎఫ్సీలో చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయచోటి కంటే మదనపల్లిలోనే అత్యధికంగా వాహనాలు ఉన్నాయన్న విషయాన్ని గుర్తుచేశారు. మదనపల్లెలో లారీలు బస్సులు ట్రాక్టర్లు ఆటోలు, కార్లతోపాటు అనేక వాహనాలు ఉన్నాయని తిరిగి ఎఫ్సి ఇక్కడే చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, రాయచోటికి వెళ్లి ఎఫ్సి చేయించుకోవా లంటే సమయంతో పాటు ఆర్థిక భారం అధికంగా ఉంటుందని విషయాన్ని ట్రాన్స్పోర్ట్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడంతో సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ది మదనపల్లె లారీ ఓనర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎన్.వి.ఆర్ సూరి,జాయింట్ సెక్రటరీ గంగాధర్,సభ్యులుషమీవుల్లా,జెకె వెంకటేష్, హాసన్ బాషా,కెవి బాబు,లారీ ఓనర్లు పాల్గొన్నారు.

# కాసిం ఖాన్ మృతి వైఎస్సార్ సీపీకి తీరనిలోటు



పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**కలకడ,మేజర్‌న్యూస్:** మండలంలోని కలకడ మేజర్ పంచాయతీ సర్పంచ్ ప్యారిజాన్ భర్త వైఎస్ఆర్సిపి రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి షావత్ అలీ ఖాన్ తండ్రీ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు తరిగొండ కాసిం ఖాన్(90) మృతి వైఎస్ఆర్ సీపీకి తీరని లోటని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కలకడ లోని ఆయన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందిన కాసింఖాన్ మృతదేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాసిం ఖాన్ కు నివాళులు అర్పించిన వారిలో కోన సర్పంచ్ జిల్లా రాజగోపాల్ రెడ్డి,కన్వీనర్ కమలాకర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కే.ఎస.మస్తాన్,జివి కిషోర్,మోహన్ రాజనాయుడు, ఎంపీటీసీ సభ్యులు ముబారక్,సద్దాం,ఉప సర్పంచ్ అక్రమ్ నాయకులు జిలాని,కరీముల్లా, రెడ్డప్ప నాయుడు జయన్న కుమార్ రెడ్డి, నరసింహులు,చిన్ననాయుడు,వేణుగోపాల్,మాజీ సర్పంచ్ ఫైరోజ్ షబ్బీర్ అలీ అహ్మద్, సై సాబ్ వలి హసన్న తదితరులు పాల్గొన్నారు.



# ముస్లింల ఆత్మీయ సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణం నందు జిల్లా కో ఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో స్వగృహం లో ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమావేశానికి హాజరైన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జిమాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అంతే కాకుండా ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, ముస్లింలు మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

# ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో




**పుల్లంపేట, మేజర్ న్యూస్ :** సాదరణ తనిఖీలో భాగంగా పుల్లంపేట ఎంపీడీవో జయశ్రీ పుల్లంపేట ఆదర్శ పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులతో పాటు కలిసి ఎంపీడీవో జయశ్రీ మధ్యాహ్న భోజనం చేయడం విద్యార్థులను మధ్యాహ్న భోజనం గురించి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు మెనూ బాగుందని తెలియజేయడం జరిగింది. అలాగే పరిశుభ్రత పైన మరియు వంటశాల గది ఆర్ఓ ప్లాంట్ ను పరిశీలించారు. ఆర్వో ప్లాంట్ సరిగా పనిచేయడం పోవడం వల్ల త్వరగా దానిని బాగు చేయించాలని ప్రిన్సిపల్ లీలా శ్రీహరికి సూచించారు. అలాగే పాఠశాల యొక్క రికార్డులను తనిఖీ చేశారు. ఈకార్యక్రమంలోఏవో శ్రీధర్ రెడ్డి, ఈవో పి ఆర్ డి ముత్తయ్య ,పాఠశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి అధ్యాపకులు పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి "సహాయ నిధి"

# బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా



**కేవి పల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి "సహాయ నిధి" పథకం బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసానిచ్చి ఆదుకుంటుందని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా కలికిరి మండలం ఎమ్మెల్యే స్వగ్రామం నగిరిపల్లిలో వివిధ రకాల ప్రమాదాలు, అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొంది ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తు చేసుకోవడంతో పీలేరు నియోజకవర్గ పరిధిలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చెక్కులుఅందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి "సహాయనిధి" పథకం ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా ఆదుకుంటుందని, దాంతోపాటు వృద్ధులు వితంతువులు వికలాంగులు వ్యాధిగ్రస్తులకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కూటమి ప్రభుత్వం పింఛన్ అందిస్తుందని అన్నారు. నలభై మంది బాధిత కుటుంబ సభ్యులకు 30లక్షల46వేల 986 రూపాయలు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. దాంతోపాటు ప్రజాధర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజలు, కార్యకర్తలు వారి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో సంబంధితఅధికారులకుచరవాణిలో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

# ఘనంగా భారత జాతీయ పతాక దినోత్సవ ర్యాలీ

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం,దలవాయిపల్లి ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత జాతీయ పతాక దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాతోఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామములోర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు రమణ మాట్లాడుతూభారత జాతీయ పతాక దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 22 న జరుపుకుంటారు. 1947లో స్వతంత్ర భారతదేశానికి జాతీయ జెండాగా మన రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య రూపొందించిన.. భారత త్రివర్ణ పతాకాన్ని రాజ్యాంగ సభ అధికారికంగా స్వీకరించిన రోజుజ్ఞాపకార్థంజరుపుకుం టారని, భారత దేశం యొక్క గొప్ప చరిత్ర ,బ్రిటిష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటాన్ని గౌరవిస్తారనీ,జాతీయ జెండా ఐక్యత,గర్వంత్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది, భారతీయ ప్రజల స్ఫూర్తి ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. అని పేర్కొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి తాగునీటి కొళాయి



### దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** గత వైకాపా అవినీతి ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేసి నిధులు దోచుకోగా నేటి మా కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ పథకాన్ని సద్వినియోగం చేసి ప్రతి నిరుపేద ఇంటికి తాగునీటి కొళాయి ఏర్పాటు చేసిన ఘనత మా ప్రభుత్వానికి దక్కిందని తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి కొనియాడారు. మంగళవారం ఆయన గోపీదిన్నె దళితవాడలో జలజీవన్ మిషన్లో తాగునీటి కోసం ఏర్పాటుచేసిన ఇంటింటి కొళాయి పథకాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా అరాచకానికి అడ్డు అదుపు లేకుండా పోయిందని తంబళ్లపల్లె నియోజకవర్గం అన్ని రంగాలుగా నిలువు దోపిడీ చేసిందని వారు చేసిన అవినీతి పరాకాష్టకు నేడు మూల్యం చెల్లించుకున్నట్లు ఎద్దేవా చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో వైకాపా నాయకులు ఆక్రమించిన భూములు, కొల్లగొట్టిన ఆస్తులు కకిస్తామని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆవేశంగా చెప్పారు. కూటమి ప్రభుత్వంలో చేసే ప్రతి అభివృద్ధి పని పారదర్శకంగా చేసి ప్రజల మన్ననలు పొందుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయనకు గోపి దీన్నే హరిజనవాడ మహిళలు కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ చంద్రశేఖర్ రెడ్డి, ఏ ఈ ఈ వినోద్ కుమార్, ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓత్యాగరాజు,ఏపీఎంగంగాధర్, ఏపీవో అంజనప్ప,దేరంగుల చంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షుడు అశోక్, ఉత్తమ రెడ్డి,తరుగు శివ రెడ్డి, మస్తాన్ రెడ్డి, వీరాంజనేయులు,జగదీష్, రమణారెడ్డి, వెంకట్ రెడ్డి, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సానిపాయి గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ



**వీరబల్లి,మేజన్ న్యూస్ :**
రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం, సానిపాయి గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై గతంలో విచారణ చేసి అధికారులు నివేదికలు ఇవ్వడం జరిగింది ఆ నివేదికలో ఉన్న పలు అభ్యంతరాలపై పలుసార్లు కలెక్టర్‌ని కలిసి సీఎంఓ ఆఫీస్ లోను మరియు పంచాయతీరాజ్ కమిషనర్‌కి స్థానిక తెలుగు దేశం నాయికలు నేతి రమేష్ ,నేతి రాంమోహన్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదు పై మదనపల్లె డివిజన్ డిఎల్పిఓ నాగరాజుని మండల తాసిల్దార్ ఖాజాబీని వీరబల్లి మండల ఎంపీడీవో జవహర్ బాబుని విచారణ చేయమని విచారణ అధికారులుగాకలెక్టర్‌నియమించడంజరిగింది. విచారణ అధికారులైన డిఎల్‌పిఓ నాగరాజు వీరబల్లి తాసిల్దార్ ఖాజాబీ మరియు మండల ఎంపీడీవో జోహార్‌బాబు రామచంద్రారెడ్డి పూ ర్వపు పంచాయతీ కార్యదర్శి బాల స్వామి, రాజశేఖర్ రెడ్డి, లంకా చంద్రుడు, రెహమాన్ సమక్షంలో రికార్డులను తనిఖీ చేయడం జరిగింది తనిఖీ నివేదికలను రెండు రోజుల్లో కలెక్టర్‌కి విచారణ నివేది కలు ఇస్తామని డిఎల్‌పిఓనాగరాజు తెలియజేశారు. ఎటువంటిఅవాంఛనీయ సంఘటనలు జరగ కుండా వీరబల్లి ఎస్ఐ నరసింహారెడ్డి మరియు వారి సిబ్బందితో హాజరై ప్రశాంత వాతావరణంలో విచారణ పూర్తీ జరిగింది.




# ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వండి



### జిల్లా వ్యవసాయ అధికారి శంకర్ నారాయణ

**కలకడ,మేజర్‌న్యూస్ :** మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం కదిరే చెరువు మరియు నడిం చర్ల గ్రామాల్లో జరిగినది. ఈ కార్యక్రమము నందు జిల్లా వ్యవసాయ అధికారి కే శంకర్ నారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ మజాద్ అహ్మద్, టెక్నికల్ అసిస్టెంట్ ఎం నవంత బాబు, మండల వ్యవసాయ అధికారి ఎంఆర్ శ్రీనివాసులు, విఏలు, వీహెచ్ఏ,యూఎస్ఏ, బీటీ,రైతులు,సర్పంచ్ కమల్నాథ్‌పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా వర్షాభావ పరిస్థితులలో వేరుశనగ బదులుగా ఆరుతడి పంటలైన కందులు, ఆముద,ఉలవలు, సాగు చేసుకోవాలని తెలిపారు. ఆరుతడి పంటలకు సాగుకు చాలా తక్కువ నీరు అవసరమని వీటిని ఆగస్టు నెల వరకు విత్తుకోవచ్చని కంది పంటను ఎవరైనా సాగు చేస్తున్నట్లయితే ఆర్‌ఎస్కే, సిబ్బందిని కలిసి విత్తనాలు పొందవచ్చునని ఎకరా కంది సాగుకు నాలుగు కేజీల విత్తనం సరిపోతుందని ఈ కంది పంటకు తెగుళ్లు పురుగులు తక్కువగా వస్తాయని తెలిపారు. వ్యవసాయ యంత్రీకరణలో భాగంగా డ్రోన్లు 80 శాతం



సబ్సిడీతో ఎవరైనా ఐదు మంది రైతులు గ్రూపుగా ఏర్పడి' ఏడి,ని సంప్రదిస్తే 80 శాతం సబ్సిడీతో డ్రోన్ పొందవచ్చు అన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతులకు 20,000 పంట సహాయంగా అందిస్తున్నారని మండలంలో ఎవరైనా అర్హత కలిగిన ఉండి ఆ లిస్టులో పేరు లేని వారు ఆర్ ఎస్ కే,సిబ్బందిని సంప్రదించి అర్హత ఉన్నట్లయితే అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా కోరడమైనది.

# మిథునరెడ్డికి అండగా వైసీపీ శ్రేణులు

### పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డిను కలిసిన భరత్ కుమార్ రెడ్డి



**రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్ :** రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నీ కూటమి ప్రభుత్వం అన్యాయంగా,అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని డి ఆర్ సిసి సభ్యులు ,రాయలసీమ బూత్‌కమిటీఅధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమిథున్‌రెడ్డి వెంట వైసీపీ శ్రేణులు అండగా ఉన్నారని,కక్ష సాధింపు లో భాగంగా అరెస్ట్ చేశారు గాని అందుకు ఎటువంటి ఆధారాలు లేవని,కడిగినముత్యాలఆయన బయటకు వస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి, వెంకటసుబ్బయ్య, అన్నపూర్ణమ్మ, గుని శెట్టి రమేష్,గల్లా శ్రీనివాసులు ,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

### ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ 11వ ఉమ్మడికడపజిల్లామహాసభలువిజయవంతంచేయాలని రాజంపేట పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామన్ రాజు గారి చేతులమీదుగా గోడపత్రాల ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ 11 వ ఉమ్మడి జిల్లా మహాసభలు రైల్వే కోడూరు వేదికగా ఈనెల 25వ తేదీ ఏపీ ఎన్జీవో లో జరుగుతా ఉందని ఈ కార్యక్రమాన్ని విద్యార్థినీ విద్యార్థులు మేధావులు. ప్రజల విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఈ మహాసభల్లో పెండింగ్లో ఉన్న ఫీజుమెంట్. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో మెస్ కాస్మోటిక్ చార్జీలు. పూర్తిస్థాయిలో తల్లికి వందనం విడుదల చేయాలని చేయాలని ఈ మహాసభ వేదిక అనేక అంశాల పైన చర్చిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు నాయకులు కొండయ్య. కిరణ్. శివ. కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డితో సమావేశమైన నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ సమావేశం అయ్యారు. మంగళవారం తిరుపతిలోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృహంలో నిస్సార్ అహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి అరెస్టు నేపథ్యంలో పలు అంశలపై చర్చించారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలు,అక్రమ కేసులు,కుట్రలు,కుతంత్రాలకు ఎదురొడ్డి నిలబడాలన్నారు. వారు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని సూచించారు. నిస్సార్ అహమ్మద్ తోపాటు మాజీ ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కమలాపురం మల్లికార్జున రెడ్డి,కల్యాణదుర్గం ఇన్‌చార్జ్ ఉమామహేశ్వర్ నాయుడు,హిందూపూర్ ఇన్‌ఛార్జ్ వేణుగోపాల్ రెడ్డి,ఈశ్వర్ నాయక్ మల్లికార్జున రెడ్డి,ఖిజార్ ఖాన్,కొత్తపల్లి మహేష్ బాబు పాల్గొన్నారు.



# అధికారం ఉందని విర్రవీగితే మూల్యం చెల్లించుకోక తప్పదు



– వైసీప మహిళా కౌన్సిలర్లు,మహిళా నాయకులు నిరసన – జాతిపిత గాంధీ విగ్రహానికి వినతి

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంతో విర్రవీగుతోందని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రజాస్వామ్యాన్ని చేస్తోందని వైఎస్సార్సీపీ మహిళ ప్రజా ప్రతినిధులు,మహిళా నాయకులు ఆరోపించారు.మంగళవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం ప్రాంగణంలో మున్సిపల్ చైర్ పర్సన్ వరపన మనూజా రెడ్డి,మాజీ మునిసిపల్ ఛైర్పర్సన్ షమీమ్ అస్లాం,మహిళా కౌన్సిలర్లు ముబీనా,ఫర్జానా,షేక్ షబానా, సుగుణ, రేణుకా,లత,నీరుగుట్టు మేరీ,వైఎస ఆర్సిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి బిరంగి రేవతి, వైఎస్ ఆర్సిపి మహిళా నాయకురాళ్ళు రమిజా అపర్ణ, సైమా, నాగమణి,అమ్మజాన్,వనిత,రోలింగ్ మల్లికా, రమాదేవి, లలితరెడ్డి,మంజుల తదితరులు మూతికి నల్లని గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.అలాగే జాతిపిత విగ్రహనికి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు తెరతీసి,వైఎస్ఆర్సిపి నాయకుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని నిప్పులు చెరిగారు.లిక్కర్ స్కాం పేరుతో వైఎస్ఆర్సిపి ఎంపీపైన, నాయకులపైన పథకం ప్రకారం అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతు న్నారని,ఇందుకు కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.త్వరలోనే మిథున్ రెడ్డి కేసుల నుండి బయటకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు మరియు కూటమి ప్రభుత్వం వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన రెట్టింపు ఉత్సహంతో ప్రజలు ముందుకు వస్తారని పేర్కొన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు ఓటు ద్వారా అధికార ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఇలాంటి విధానాలను విడనాడి రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమంపై దృష్టిసారించాలనిహితవుపలికారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలోమహిళనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3వ వార్డులో ఘనంగా సుపరిపాలన తొలిఆడుగు కార్యక్రమం

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఏడాది కాలంలో టిడిపి చేసిన అభివృద్ధిని సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలు ముందు ఉంచుతున్నామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లి పట్టణం మూడవ వార్డు నందు ఇంచార్జి జాపరున్నీషా ఆధ్వర్యంలో రామారావు కాలనీ,గౌతమి నగర్లలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి గురించి వివరిస్తూ కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఇందులో ముఖ్యంగా కుటుంబంలోని పిల్లలందరూ చదువు కోవడానికి వీలుగా తల్లికి వందనం,ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పైన అర్హులైన వారికి అందు తున్నాయా లేనిది అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యలను సంబందిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.అదేవిధంగామౌలికసదుపాయాలకల్పనకు ప్రాధాన్యత నివ్వడంతో పాటు రోడ్లు,కాలువలు తాగునీరు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,మహిళలు,కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## స్వాస్థ్య ఆసుపత్రి వారి ఈ.ఎన్.టి శిబిరానికి విశేష స్పందన

– 50 మందికిపైగా ఉచితంగా పరీక్షలు

**మదనపల్లె రూరల్, మేజర్ న్యూస్ :** స్థానిక నక్కలదిన్నె వద్ద ఉన్న స్వాస్థ్య హాస్పిటల్ నందు మంగళవారం ఉచిత ఈ.ఎన్.టి (చెవి,ముక్కు,గొంతు) పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి బెంగళూరులోని బ్రెయిన్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ ఈ.ఎన్.టి నిపుణులు డాక్టర్ ఓషిన్ థామస్ పాల్గొని సుమారు 50 మందికిపైగా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు,సూచనలు అందించారు.ప్రతి నెల మూడవ మంగళవారం ఇలాంటిఉచితశిబిరంనిర్వహించడంజరుగుతుందనిస్వాస్థ్య హాస్పిటల్ వైద్య బృందం తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.టి.కిరణ్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల విద్యాశాఖలో పరిశోధనలే కీలకం

ఆధారాలు లేని పరిశోధనలకు అర్థం లేదు – విద్యలో వినూత్న పద్ధతులను గుర్తించి నమోదు చేయాలి

ప్రాంతీయ విద్యాసంస్థ నందు జరిగిన సంప్రదింపుల సమావేశంలో ప్రొఫెసర్ బి రమేష్ బాబు వెల్లడి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పాఠశాల విద్యాశాఖలో పరిశోధనలే కీలకమని, ఈ పరిశోధనలను సమాచారంతో కాకుండా ఖచ్చితమైన ఆధారాలతో నిర్వహించాలని ప్రొఫెసర్ రమేష్ బాబు అన్నారు. మంగళవారం నెల్లూరు పట్టణంలోని ప్రాంతీయ విద్యా సంస్థనందు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ఏర్పాటు చేసిన సంప్రదింపుల సమావేశం ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య కోసం సమగ్ర శిక్ష కింద అనేక కార్యక్రమాలను పాఠశాలల్లో అమలు చేయడంజరుగుతూ ఉందన్నారు. ఈ కార్యక్రమాల అమలు,నాణ్యత,ప్రభావాలపైవిద్యాశాఖ అధికారులు పరిశోధనా కార్య క్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు.వాటిఫలితాలుప్రజలందరికీ తెలిసేలా జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో ప్రచురితమయ్యేల చూడాలన్నారు. నూతన విద్యా విధానం 2020 లోని అంశాలు, వాటిప్రాధాన్యత గురించి విపులంగా వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్యఅతిథి ప్రొఫెసర్





విశ్వనాథప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వెబ్ పోర్టల్ ఎస్సీ షాగున్ ఆధారంగా ఉపాధ్యాయులు,ఉపాధ్యాయ విద్యా వేత్తలు అవలంబించిన వినూత్న పద్ధతులను గుర్తించి వాటిని డాక్యుమెంట్ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం లక్ష్మీనరసింహ, ప్రొఫెసర్ బి భర్తకుర్, ప్రొఫెసర్ కన్నన్, మాజీ డీఈవో నరసింహారెడ్డి, ఎస్సీఈఆర్టీ అధికారులు,సమగ్రశిక్షఅధికారులు,డైట్ అధ్యాప కులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళలు రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయం

– గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపకురాలు సుభద్ర ప్రశంస



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కడప,అన్నమయ్య జిల్లాల స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా రక్తదాన వారోత్సవాల రెండవ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా మూడవరోజు మదనపల్లి నందు హార్సిలీహిల్స్ నర్సింగ్ కాలేజ్, గ్రామజ్యోతి సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ సెక్రెటరీ డాక్టర్ జగదీష్,కళాశాల ప్రిన్సిపాల్ నజీమా,గ్రామజ్యోతి సొసైటీ వ్యవస్థాపకురాలు సుభద్ర,జేబీవీఎస్ వ్యవస్థాపకుడు అశోక్ తదితరులు హాజరయ్యారు.ఈ రక్తదాన శిబిరంలో 25 మంది మహిళా రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సెక్రెటరీ డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ రక్తదానం చేయడంలో మహిళలు చురుగ్గా పాల్గొనడం సమాజంలో మార్పుకు శ్రీకారమన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ నజీమా మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు రక్తదానం చేయడం ద్వారా హార్సిలీహిల్స్ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ఆదర్శంగా నిలవడం గర్వంగా ఉందని కొనియాడారు.గ్రామజ్యోతి సొసైటీ సుభద్ర మాట్లాడుతూ రక్తదానంపై మహిళల్లో అపోహలు తొలగించి అవగాహన పెంచే దిశగా చేసిన ప్రయత్నంలో విద్యార్థినులు ముందుకు రావడం నూతన ఒరవడికి సంకేతమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,కళాశాల సిబ్బంది,జేబీవీఎస్ సంస్థ వ్యవస్థాపకుడు అశోక్, సభ్యులు అరవింద్,సుబ్బయ్య పాల్గొన్నారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

# నర్సరీల నిర్వహణకు లైసెన్సులు తప్పనిసరి

6 నెలలలోగా రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి – జిల్లా ఉద్యాన అధికారిణి ఎస్.ఎస్.వి సుభాషిణి స్పష్టం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నర్సరీల నిర్వహణకు రైతులు లైసెన్సులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఉద్యాన అధికారిణి ఎస్.ఎస్.వి సుభాషిణి పేర్కొన్నారు.మంగళవారం మండల పరిధిలోని వివిధ కూరగాయల నర్సరీలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.నర్సరీ చట్టంలోని పలు అంశాలను నర్సరీ యజమానులకి వివరించారు.ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ నర్సరీ స్థాపించిన 6 నెలలలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అలాగే,నర్సరీ లైసెన్సులకు మూడు సంవత్సరముల కాలపరిమితి ఉంటుందన్నారు.కాలపరిమితి పూర్తయిన నర్సరీలకు తిరిగి లైసెన్సులను రెన్యువల్ చేసుకోవాలనితెలియజేశారు.అలాగే ప్రతి నర్సరీలో



యజమాని విత్తన కొనుగోలు రిజిస్టర్,మొక్కల సరఫరా రిజిస్టరు,సస్యరక్షణ చర్యల రిజిస్టర్, తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆదేశించారు. అలాగే ముఖ్యంగా ప్రతి రైతుకు తప్పనిసరిగా మొక్కలు కొనుగోలు బిల్లు ఇవ్వవలెనని ఆదేశించారన్నారు.అనుమతి లేని కొత్త వెరైటీలను నర్సరీలో వేయరాదాని సూచించారు.ముఖ్యంగా జి –15 అనేబొప్పాయిరకాన్నివేస్తేకఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నర్సరీ చట్టంలోని అంశాలను పాటించకపోయిన యెడల చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.నర్సరీ యజమానులు వారి యొక్క 1బి లేదా లీజ్ అగ్రిమెంట్,ఆధార్ కార్డు,2 పాస్ పోర్ట్ సైజు ఫొటోస్,ముందు జారీ చేసిన లైసెన్స్ కాపీతోపాటు 1000 రూపాయల చలానా చెల్లించిఉద్యానఅధికారిమదనపల్లివారి కార్యాలయంలో సంప్రదించవలెనని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలోమదనపల్లిఉద్యానఅధికారి ఈ. ఈశ్వర్‌ప్రసాద్ రెడ్డి,కొత్తపల్లి వ్యవసాయ సహకుడు పృథ్వి,నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

# టీడీపీ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు..



**దాసరిపల్లి జయచంద్రారెడ్డి**

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** గత వైకాపా ఐదేళ్ల అరాచక పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని సుపరిపాలన నేటి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం సుపరిపాలనకు తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని గోపిదిన్నే పంచాయితీలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడాది కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి కరపత్రాల ద్వారా తీసుకువెళ్లారు. ప్రతి గ్రామంలో ఆయనకు మహిళలు పెద్ద ఎత్తున కర్పూర హారతులు, పూలతో ఘనంగా స్వాగతించారు. ప్రజలు తమ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతున్నాయని చెప్పడంతో జయచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి మీ ముందు ఉంటానని మా కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదాలు అందించాలని కోరారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీ ధర్నాయుడు, మాజీసర్పంచ్ఉత్తమరెడ్డి,హై స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజ నేయులు, సీనియర్ నాయకుడు రామ్మోహన్ రెడ్డి, యువనేత జగదీష్, మాజీ గ్రామకమిటీఅధ్యక్షుడురమణారెడ్డి, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుబ్బరామయ్యా అధైర్య పడకు ప్రభుత్వం మందే ఆదుకుంటాం

**టిడిపి ఇన్చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి**

**రైల్వే కోడూరు రూరల్ మేజర్న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో 2019 తెలుగుదేశం పార్టీ బలపరిచిన టిడిపి అభ్యర్థి ఓ సుబ్బరామయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి అపస్మారిక స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న టిడిపి ఇంచార్జీ రైల్వేకోడూరు టిడిపి నాయకులు మక్కారూపానందరెడ్డి గాంధీనగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా మంచంలోని ఉంటున్న విషయాన్ని సంబంధిత టిడిపి నాయకులు తల్లెం రమణారెడ్డి, గడికోట సుబ్బరాయుడులు రూపానంద రెడ్డికి తెలియజేయగా హుటాహుటిన ఇంటికి వెళ్లి సుబ్బరామయ్యను పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ తమకు అవసరమైన పనులను తమ దృష్టికి తెస్తే తప్పక పరిష్కరిస్తామని ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో పనిచేసిన సుబ్బరామయ్యకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందజేసేందుకు కృషి చేస్తానని ముఖ్యంగా ఆయన కుమార్తెకు కుమారుడుకి తప్పక అన్ని విధాల తోడ్పాటుతో ఉంటానని తెలిపారు. అవసరమైతే తన నెంబర్ తీసుకొని అవసరం ఉన్నచో ఫోన్ ద్వారా తెలిపితే తక్షణమే స్పందించి సుబ్బరామయ్య కుటుంబాన్ని ఆదుకుంటానని రూపానందరెడ్డి భరోసానిచ్చారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభు




త్వం ఏర్పాటు చేసిన సుపరి పాలనలో తొలి అడుగు అనే కార్యక్రమంలో పాల్గొన్న రూపానంద రెడ్డికి గాంధీ నగర్ వాసులు పూలమాలలతోనూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పఠాన్ మౌలా, పోతురాజు నవీన్, హేమరాజ్, ఎన్ఎస్ఆర్, మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం, సుదర్శన్ రాజు, బాలిశెట్టి హరి మధుసూదన్ రాజు, హస్తి చంద్రరాజు, సతీష్ రాజు, వాసుదేవరెడ్డి తోపాటు టిడిపికి చెందిన పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# “సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం”



**సిద్ధవటం మేజర్ న్యూస్** : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుములో పల్లె, జేఎంజె, గ్రామంలో మంగళవారం రోజున సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను, ప్రజల సంక్షేమం%-%అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమం, భవిష్యత్తులో చేపట్ట బోయే విదివిధా నాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఇంటిలో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరికి ‘తల్లికి వందనం’ వచ్చిందని ప్రజలు తెలిపారు. సంవత్సరానికి, ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు నెలలో నుండి ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణము, రైతులకు అన్నదాత సుఖీభవా వంటి పథకాలను అమలు కాబోతున్నాయి అని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లిమండల అధ్యక్షులుశనివారపుమోహన్రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్, దారపునేని దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్, జవహర్ భాష, నియోజవర్గ మైనార్టీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, స్థానిక టిడిపి లీడర్, సాదక్ భాష, మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య యాదవ్, కృష్ణ యాదవ్, రెడ్డయ్య నాయుడు, హరిప్రసాద్, మురళి రాయల్ తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎర్ర చందనం కేసులో ముద్దాయికి జైలు శిక్ష

**నందలూరు మేజర్ న్యూస్ :**
స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలోని క్రైమ్ నెంబర్ 191/2020 కేసు లో ఎ3 ముద్దాయి అయిన రాజంపేట మండలం, రేణింతల అరుంధతి వాడ కు చెందిన పాటూరు సుబ్రమణ్యం (32) తండ్రి సుబ్బరామయ్య, ను అతను ఎర్ర చందనం కేసులో ముద్దాయిగా ఉండి కోర్టు వాయిదాలకు హాజరుకానందున కోర్టు వారు అతనిపై నాన్ బెయిలబుల్ వారంట్ ఇచ్చినందున అతనిని నందలూరు యస్.ఐ మల్లికార్జున రెడ్డి మరియు సిబ్బంది వెళ్లి పట్టుకొని మంగళ వారం తిరుపతి స్పెషల్ ఆర్ .ఎస్.ఎస్. కోర్టు నందు హాజరు పరచగా సదరు కోర్టు వారు రిమాండ్ నిమిత్తం రాజంపేట సబ్ జైల్ కి పంపించడం అయినది.



# ప్రకృతి వ్యవసాయంతో రైతుకు ఎంతో లాభం...

**ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ**




**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** నేటి ఆధునిక సమాజం భవిష్యత్తులో ఆరోగ్యంతో పాటు పర్యావరణం పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరమని ఫోర్డ్ డైరెక్టర్ లలితమ్మ హితవు పలికారు. మంగళ వారం మండలంలోని గుండ్లపల్లి సచివాల యంలో ల్యాండ్డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం తోనీరు, పర్యావరణం పరిరక్షణ, వనరుల సద్వినియోగం, ఆరోగ్యకరమైన ఆహారం, దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయంలోద్రవ జీవామృతం, ఘన జీవామృతం, బీజామృతం, పంచగవ్య, దశ పత్రి అర్క, సేంద్రియ, పచ్చి రొట్టె ఎరువులు, క్రిమి సంహారక మందులకు బదులుగా స్థానికంగా దొరికే ఖర్చు లేని నీమాస్త్రం, ఆ గనాస్రం, బ్రహ్మాస్త్రం,గోమూత్రంతో తయారు చేసుకుని పంటలుపండించాలన్నారు.అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసా యానికి పలు రకాల పప్పు దినుసులు, ఆకుకూరలు, విత్తనాలను ఎంపీడీవో థామస్ రాజా చేతుల మీదుగా ఉచితంగాఅందజేశారు.కార్యక్రమంలో కార్య దర్శిరంజిత్,లాండ్డెవలప్మెంట్ సిబ్బందికె. విరమణ,సంపూర్ణ,పోర్డుసిబ్బంది నరసింహులు,సుభాషిని,అనిత,రైతులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబ అర్హత ప్రమాణాలపై గ్రామసభ




**సిద్ధవటం మేజర్న్యూస్ :** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ తుర్ర చిన్నక్క అధ్యక్షతన బంగారు కుటుంబ పథకంపై గ్రామసభ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ చిన్నక్క మంగళవారం గ్రామ సచివాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బంగారు కుటుంబం పై అవగాహన కల్పించేందుకు గ్రామసభ ఏర్పాటు చేశామని గ్రామస్థాయి సర్వే,%ూ%, 4 సర్వే ఆధారంగా అర్హతలు, అనర్హతలు పై ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వబడుతుందని తెలిపారు బంగారు కుటుంబ పథకంపై అర్హులు ఉన్నవారు సచివాలయంలో సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ ప్రతినిధి, తుర్ర ప్రతాప్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి శివ సంధ్యారాణి వీఆర్ఓ శివశంకర్, , ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, పెద్దపల్లి గ్రామ సచివాలయ సిబ్బంది, జిలాని భాష,మృణలిని, మనీషా, మాధవి, ప్రియదర్శిని, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



# ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పతకాలు అందిస్తాం

**ఎంపీడీఓ హరి నారాయణ**

**ములకలచెరువు, మేజర్న్యూస్** : ములకలచెరువు మండలంలోని ములకల చెరువు1, బురకాయలకోట గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఎంపీడీఓ హరి నారాయణ ఆధ్వర్యంలో పి4 పల్లె/పంచాయతీ/ ప్రజాప్రతినిధులు/ప్రజలు గ్రామ సభల కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పతకాలు లబ్ధిదారులుగా ఉండేలా చూడటం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, గ్రామ స్థాయిలో పారదర్శక పాలనను తీసుకురావడమే లక్ష్యంగా పల్లె, పంచాయతీ, ప్రజాప్రతినిధులు, ప్రజలు కలిసి నిర్వహించే గ్రామ సభలే పి4 గ్రామ సభలు ముఖ్య ఉద్దేశమని అన్నారు.లబ్ధిదారుల జాబితాలను సమీక్షించడం,ప్రజలఅభిప్రాయాలు స్వీకరించడం,సమస్యలకు పరిష్కార మార్గాలు చూపించడం,వివిధ శాఖల సేవలను సమగ్రంగా సమీక్షించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచ్లు, జివిస్డబ్ల్యూఎస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా...!

▪ రాయచోటి - పింఛా రహదారి నిర్మాణ పనులు జరిగేనా ▪ రాయచోటి - పింఛా రహదారిపై మంత్రి దృష్టి సారించేనా ▪ అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్



**రాయచోటి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాయచోటి - పింఛా రహదారిపై ప్రమాదాలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం నాడు శిబ్యాల గ్రామం వంతెన వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నుంచి పింఛా వరకు వెళ్లే ప్రధాన రహదారి చాలా అధ్వానంగా తయారయింది అన్నారు.ప్రజలు ప్రతి రోజు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయి అన్నారు. ముఖ్యంగా శిబ్యాల గ్రామం వద్ద వంతెన నిర్మాణ పనులు గత కొన్నేళ్లుగా అర్ధాంతరంగా నిలుచు కోవడంతో ప్రయాణికులకు ప్రమాదాలే మిగిలాయ న్నారు. ప్రతిరోజూ ప్రజలు బిక్కు బిక్కుమంటూ ప్రయాణి స్తున్న ప్రభుత్వ మాత్రం నిద్రావస్థలో ఉందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, రాయచోటి ఎమ్మెల్యే మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గంలోని ఈ ప్రధాన రహదారి దయనీయ స్థితిలో ఉండటం దురదృష్టకర మన్నారు. విద్యార్థులు ప్రతిరోజు ప్రయాణి స్తుంటారు, కానీ ప్రమాదాల మధ్య గమ్యం చేరడం వారి అదృష్టంపై



ఆధారపడుతోంద న్నారు. అంతేకాకుండా రైతులు తమ వ్యవసాయోత్పత్తులు మార్కెట్‌కి చేరవేసే క్రమంలో ప్రమాదాలను ఎదుర్కొంటున్నార న్నారు. కార్మికులు వారి రోజువారి ఉపాధి కోసం ప్రయాణించాల్సి వస్తోంది, కానీ వారిని కాపాడే ప్రభుత్వం లేదన్నారు. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందగా, మరికొంత మంది శాశ్వతంగా మంచానికే పరిమితమయ్యారన్నారు. ఇంకా ఎంతమంది చనిపోతే గాని స్పందించరా, ఇదేనా ప్రజల జీవన భద్రతపై మీ దృష్టి అని గాజుల భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలను పట్టించు కోకుండా నిద్ర మత్తులో ఉన్న ఈ ప్రభుత్వం వెంటనే మేల్కొనాలని హెచ్చరించారు. వెంటనే ఈ వంతెన పనులను తిరిగి ప్రారంభించి, రహదారి మరమ్మతులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఒక్క రాజకీయ సమస్య కాదని, ఇది ప్రజల ప్రాణాలను, భద్రతను, భవిష్యత్తును నాశనం చేసే సమస్య అని స్పష్టం చేశారు.ప్రజలుప్రతిరోజూఈ మార్గంలో ప్రయాణిం చాల్సి న పరిస్థితిని చూడగలిగితేనే అధికారులకు మానవత్వం



మిగిలి ఉందని చెప్పుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. మా ప్రజలప్రాణాలుమీరాజకీయలాభాలకు బలి చేయవద్ద న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం, రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ తీసుకొని ఈ రహదారిని త్వరగా అభివృద్ధి చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మన్సూర్ అలీ ఖాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా వైఎస్ ప్రెసిడెంట్ చెన్న కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బాబా సర్దార్, కాంగ్రెస్ పార్టీ వీరబల్లి మండల అధ్యక్షులు రెడ్డయ్య రాజు, దర్బార్ భాష, సుండుపల్లి సల్మాన్, సయ్యద్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొందాం

రమేష్ రెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమర్నాథరెడ్డి , సురేష్ బాబు , సుగువాసి బాలసుబ్రమణ్యంలు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఎన్నిఅక్రమకేసులు పెట్టినా కలిసికట్టుగా, ధైర్యంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని వైయ స్సార్సీపిపార్టీనాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి , కడప మేయర్ సురేష్ బాబు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం లు పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె మండలంలోని రమేష్ కుమార్ రెడ్డి నివాసంలో రమేష్ కుమార్ రెడ్డిని పరామర్శించి అక్రమ కేసులపై ధైర్యంగా ఎదుర్కొందా మని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తోందని , ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయ భ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తోందన్నారు. ప్రజల పక్షాన నిలబడడానికి ఎన్ని కేసులైన పెట్టించు కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని , ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కూటమి ప్రభు త్వంపై పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడాది పూర్తి అయినా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండాప్రజలదృష్టినిమళ్ళించడానికి రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు పైన ,కార్యకర్తల పైన, సోషల్ మీడియా కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతూ దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన మరిచి రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందనీ , ప్రజల అన్ని గమనిస్తూనే ఉన్నారని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల వ్యవసాయ శాఖ సలహా మండలి మాజీ చైర్మన్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, పంచాయితీ రాజ్ వింగ్ స్టేట్ సెక్రటరీ గాలివిటీ వీరనాగిరెడ్డి, రాజంపేట అసెంబ్లీ పబ్లిసిటీ వింగ్ మాదిరెడ్డి సత్య నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి,మాన్యం సంతోష్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,మాజీ ఎంపీపీ లు అంబా బత్తిన రెడ్డయ్య, తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, లు రమేష్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రామపురం, లక్కిరెడ్డిపల్లె ,గాలివీడు ,సంబేపల్లి, చిన్నమండెం,రాయచోటి మండలాలకు చెందిన పలువురు సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధులు,విషజ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

- జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ ఆదేశం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పిటిఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పిటిఎం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు.ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై విచారించడం జరిగిందని,అంటువ్యాధులు మరియు జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఇంటి పరిసరాలు,నీటి తొట్టిలు,గుంతలలో దోమ లార్వా వలన వ్యాప్తి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉందని,ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని,నీరు ఎక్కువ కాలం నిలువ ఉంచకుండా చూసుకోవాలని,ప్రతి శుక్రవారం డ్రై డేనీ పాటించాలని,మురికి కుంటలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,వేస్ట్ ఆయిల్ బాల్స్ వేయించి తగు జాగ్రత్తలు పాటించి లార్వా వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు.వైద్య సిబ్బంది తరచూ గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని,ముందు జాగ్రత్త చర్యలు



చేపట్టాలని తెలిపారు.ఇందులో భాగంగా ఆసుపత్రి ల్యాబ్,కాన్పునుల గది,రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బందితో సమీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్థని, డా.అభిలాష్,డా.శంకర్ ,ప్రభాకర్, ప్రవీణ్,శాంతి, రామకృష్ణ మరియు ఆరోగ్య కార్యకర్తలు,మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు,సూపర్ వైజర్లు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## "గాలికి వదిలేసిన గాలేరు నగరి"



**చిట్వేలు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బడ్జెట్లో 2438.9 కోట్ల రూపాయలు కేటాయించిన గాలేరు నగరి ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రైతు నాయకుడు మలిశెట్టి రాహుల్, ఆవేదన వ్యక్తం చేశారు . రాజంపేట, కోడూరు నియో జకవర్గాలకు ఇది తాగు, సాగు నీటికి జీవనాధారం. దీని వలన భూగర్భ జలాలు పెరిగే అవకాశం మెండుగా ఉంది. కాబట్టి ఈ ప్రాంతం ప్రజాప్రతినిధులు , రాజకీయ పార్టీలు రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి కృషి చేయాలి. ఆయన ప్రభుత్వాన్ని కోరారు.లేని పక్షంలో ఈ తరం భవిష్యత్ తరాల వారి దగ్గర అందరం దోషులుగా ఉండవలసి వస్తుంది అన్నారు.కాబట్టి దీనిపై ముందు ఎన్డిఏ కూటమి నాయకులు ప్రజాప్రతినిధులు అలాగే ఇతర రాజకీయ పార్టీ నాయకులు గాలేరు నగరిని పూర్తి చేయించడానికి ఈ ప్రాంతంలోని అన్ని చెరువులకు నీరు అందించడానికి కృషి చేయాల్సిన బాధ్యత ఉందని ఈ సందర్భంగా రాహుల్, అన్నారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకుని దీనిపై పోరాటం చేయాల్సిన అవసరం కూడా మనందరిపై ఉందన్నారు. ఇన్ని సంవత్సరాల నుండి ఈ సమస్యకు పరిష్కారం రాకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం చొరవ చూపి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## సాయి వికాస్ విద్యాసంస్థల్లో బహుమతుల ప్రధానం

**చిట్వేల్,మేజర్‌న్యూస్ :** 2024 25 ఎస్ఎస్సి ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మండల స్థాయిలో 1,2,3 బహుమతులు పొందిన విద్యార్థులకు శ్రీ సాయి వికాస్ విద్య సంస్థలు యజమాన్యం మొదటి బహుమతులు అందించి విద్యార్థుల్లో ప్రేరణ కలిగించారు.స్థానిక చిట్వేల్ నందు శ్రీ సాయి వికాస్ ఉన్నత స్థానం సాధించిన విద్యార్థులు తమ తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు యొక్క అభినందన సభ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం యొక్క భాగంగా కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య నాయుడు, మాట్లాడుతూ విద్యార్థులు యొక్క విద్య ప్రగతితో పాటు నైతికవిలువలు కూడా పెరగాలని అటువంటి విద్యార్థులు సమాజానికి చాలా అవసరమని వ్యక్తం చేస్తూ 2024 2025 విద్యా సంవత్సరములో ఎస్ఎస్సి పరీక్షల్లో అత్యుత్తమ విజయాలు సాధించిన బహుమతులు అందించడం జరిగింది . ఆ బహుమతులు అందుకున్న విద్యార్థులు యు, జోశ్విత,కే సిరి,ఎస్ మస్తాన్,తదితరులు పాల్గొన్నారు.



# అచ్యుతానందన్ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు



### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్బవరం రామాంజులు

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** ప్రముఖ సిపిఐ(ఎం) నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్ (102) గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో తిరువనంతపురంలోని ఎస్‌యుటి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మరణించడం బాధాకరమని, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అబ్బవరం. రామాంజులు పేర్కొన్నారు.మంగళవారం నాడు బి. కొత్తకోట లోని సిపిఎం కార్యాలయ ఆవరణలో అచ్యుతా నందన్ గా చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తూ, ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన. మాట్లాడుతూ వృద్ధాప్యం కారణంగా గత కొంతకాలంగా ఆయన పూర్తి విశ్రాంతిలో ఉంటున్నారని ఆయన తెలిపారు.వామపక్ష పార్టీలో చీలిక వచ్చిన తర్వాత సిపిఎంను స్థాపించడంలో అచ్యుతానందం ఒకరని ఆయన అన్నారు.వి.ఎస్. అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రిగా, మూడుసార్లు ప్రతిపక్ష నేతగా, ఏడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యార న్నారు.2006-11 మధ్యకాలంలో ఆయన కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారన్నారు. ఆయన అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి 1980 నుండి 1991 వరకు సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి యస్.. సురేంద్రబాబు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ లు మాట్లాడుతూప్రస్తుతం ఆయన సీపీఐ(ఎం) కేరళ రాష్ట్ర కమిటీకి రెగ్యులర్ ఆహ్వానితులుగా ఉన్నారని, ఆయన మరణం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు శివ హరి వెంకటేష్ గోపాల్ గంగులయ్య రామాన్జులు బాబు పాల్గొన్నారు.

# 6వ రోజుకు చేరుకున్న పంచాయతీ కార్మికుల సమ్మె



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె సమ్మె ఆరోవ రోజుకు చేరుకుంది.ఈ సమ్మెకు మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్బవరం. రామాంజులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి యస్. సురేంద్రబాబు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బీవీ రమణ జిల్లా నగర పంచాయతీ కార్మికులకు సమ్మెకు విచ్చేశారు.అనంతరం బి.కొత్తకోట పట్టణంలో నగర పంచాయతీ నందు నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐటియు బి.కొత్తకోట మండల ప్రధాన కార్యదర్శి వి.శివకుమార్ మాట్లాడుతూ మా సమస్యలు పరిష్కరించకుండా మాకు రావలసిన ఈఎస్ఐ కార్డులు,ఈపీఎఫ్ కార్డులు,ఆవిడెంట్ కార్డులు. హెల్త్ ఆల్వేస్ 6000లతోపాటు,అలాగే వాటర్ మ్యాన్లకు పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు యూనిఫామ్, చెప్పులు,బట్టల సోపులు,డ్రైవర్ పోస్టు లేకపోయినా నలుగురు డ్రైవర్లు పీహెచ్ వర్కర్లనే వాడుతున్నారన్ని ఇద్దరు వర్కర్లని నెలకి రూ.10 వేల ఖాతాకి కాకుండా చేతికి ఇస్తూ మా పేరు లిస్టులో రాయండి,అంటే అద్దు ఈనెల రేపు నెల అంటూ కాలం గడుపుతున్నారనిపైన తెలిపిన విధంగా మా డిమాండ్ నెరవేర్చాలని లేకుంటే సమ్మె విరమించేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నేతల పాపాలు పండుతున్నాయి



- నాటి పరిపాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డందుకే నేడు జైలుకు
- చట్ట ప్రకారం చర్యలు తప్ప ఎక్కడా కక్ష సాధింపులు లేవు
- మద్యం కుంభకోణంలో రోజురోజుకు అనేక భాగోతాలు వెలుగుచూస్తున్నాయి
- విలేకల సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల రాజు

**వీరబల్లి ,మేజర్‌న్యూస్** : వైసీపీ నేతల పాపాలు ఒక్కొక్కటిగా పండుతున్నాయని మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు పేర్కొన్నారు .మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పరిపాలనలో అవినీతి, అక్రమాలు, దోపిడీలు, కబ్జాలు, దౌర్జన్యాలు యదేచ్ఛగా సాగించారని వివ ర్శించారు. నాడు వారి ప్రభుత్వంలో నరకాసుర పాలన సాగిందని, ప్రస్తుతం ఆ నాయకుల బాగోతాలు ఆధారాలతో సహా వెలుగులోకి వస్తున్నాయని, వారిని చట్ట ప్రకారం అరెస్టు చేస్తున్నారు తప్ప ఎక్కడా కక్ష సాధింపు చర్యలు లేవని పేర్కొన్నారు. రోజురోజుకు కొత్త కొత్త అక్రమాలు, అవినీతి కుంభకోణాలు వెలుగు చూస్తుండడంతో అనేకమంది ప్రజలు విస్తూపోతున్నారన్నారు. నేరాలు, ఘోరాలకు పాల్పడ్డ వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటుంటే కూటమి ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులపై నిందలు వేయడం తగదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో టిడిపి నాయకులు ఎటువంటి తప్పులు చేయకపోయినా అక్రమ అరెస్టు చేసి వేధించారన్నారు. కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా, అర్ధరాత్రి గోడల దూకి సైతం కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తూ దమనకాండ కొనసాగించాలని విమర్శించారు. మద్యం కుంభకోణం లో అనేకమంది బడా నేతలు, అధికారులు పాత్ర ఉన్నట్లు ఆధారాలతో సహా బయట పడుతున్నాయని చెప్పారు.తప్పు చేసిన వారికి మాత్రమే శిక్ష తప్పదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు వై రామ్మోహన్ రెడ్డి, మైనార్టీ నాయకులు చాంద్ బాషా ,మాజీ సర్పంచ్ మల్లికార్జున,ధర్మారెడ్డి, లక్ష్మిరెడ్డి, వెంకట్రాం రెడ్డి ,ప్రసాద్ రాజు, భాస్కర్, రామకృష్ణంరాజు, పవన్ కళ్యాణ్, సాయి, రమణ,వినయ్, రామ్మోహన, గంగయ్య రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఎన్నిక











**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ 19వమహాసభలు జూలై 20.21 తేదీలలో రైల్వేకోడూరులో ఘనంగా నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో ఏఐటీయూసీ నాయకులను కార్య వర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనటువంటి నాయకులు మాట్లాడుతూ మాకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్యకి జిల్లా పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు రాబోవు రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణాత్మకమైన ఉద్యమ కార్యాచరణ తో కలిసి ఐక్యతతో పనిచేస్తామని తెలియజేశారు రైల్వే కోడూరు నియోజకవర్గం లోని స్థానిక సమస్యల పైన పేద ప్రజల సమస్యల పైన నిరంతరము పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

### - కరపత్రాలను ఆవిష్కరించిన ఎస్ఎఫ్ఐ నాయకులు



**మదనపల్లి టౌన్,మేజర్‌న్యూస్ :** రాజంపేటలో ఆగష్టు 3, 4 తేదీలలో నిర్వ హించనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమా వేశాలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కరపత్రాలను ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ సర్వేపల్లి మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జాతి ఉద్యమస్ఫూర్తి అమరవీరుల వారసత్వంతో భారతదేశంపై అధ్యయనం,పోరాటం నినా దంతో కేరళ రాష్ట్రం త్రివేండ్రంలో 1970లో ఏర్పడిందన్నారు.స్వాతంత్ర్యం ప్రజా స్వా మ్య,సోషలిజం లక్ష్యంగా అలు పెరగని పోరాట ప్రయాణంలో 55 వసం తాలు పూర్తి చేసుకుం దన్నారు.దేశంలోనే 50 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఏర్పడి,అందరికీ విద్య - ఉపాధి అందాలని కోరుతోందన్నారు.భవిష్యత్తు ఉద్యమ కార్యా చరణకై ఆగస్టు 3, 4న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) నిర్వహిస్తున్న ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశాలకు జిల్లా నలుమూల నుండి 300 మంది ప్రతినిధులు హాజరవు తున్నట్లు తెలిపారు.ఈ కరపత్రాల విడుదల కార్యక్రమంలోఎస్ఎఫ్ఐజిల్లా సహాయ కార్య దర్శి ఆఫ్రిద్,జిల్లా కమిటీ సభ్యులు జయ బాబు,అరుణ్ తేజ,శివకుమార్ నాయక్, శివకుమార్,కార్తీక్‌నాయక్క,శీకుమార్ నాయ క్,వేణు,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందనకు ఘన నివాళి

**మదనపల్లి టౌన్,మేజర్‌న్యూస్ :** కేరళ మాజీ ముఖ్యమంత్రి సిపిఎం మాజీ పొలిట్ బ్యూరో సభ్యులు విఎస్ అచ్యుతానందనకు సీపీఎంఆధ్వర్యంలోఘన నివాళులర్పించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు వి.ఎస్.అచ్యుతా నందన్ చిత్రప టానికి పూలమాల వేసి జోహార్లు అర్పిచా రు.ఈ సందర్భంగా సీపీఎం అన్నమయ్య జిల్లాకార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీతో ఎనిమిదన్నర దశాబ్దాల అనుబంధం కలిగిన వి.ఎస్.అచ్యుతానందన్ కేరళలో కమ్యూనిస్టు ఉద్యమ స్థిరత్వానికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.ప్రజావక్తగా ప్రజలతో నేరుగా సంభాషించే కళలో ప్రావిణ్యం సంపాదించారని,కఠినమైన జీవన శైలి,సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలగిన వ్యక్తిగా గుర్తింపుపొందిన విఎస్ కేరళ రాజకీయాల్లో చెరగని ముద్రవేశారని వివరించారు.ఆయన మృతి పార్టీకి, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని శ్రీని వాసులు పేర్కొన్నారు.వి.ఎస్ అని ముద్దుగా పిలుచుకునే అచ్యుతానందన్ కేరళలో వివిధ పోరాటాలకు నేతృత్వం వహించడమే కాకుండా సమర్థవంతంగా నడిపించా న్నారు.కార్మికుడిగా ఆస్పిన్వాల్ కంపెనీలో పనిచేసిన సమయంలో కొబ్బరి పీచు కార్మికు లను సంఘటిత పరిచారని,ఆ సమయంలోనే మొదటిసారి ట్రేడ్ యూనియన్ ఉద్యమం లోకి అడుగుపెట్టారని వివరించారు. 17 ఏళ్ల వయస్సులో విఎస్ 1940లో కమ్యూనిస్టు పార్టీలోచేరారు.వి.ఎస్.అచ్యుతానందన్ ఆశ య సాధన కోసం కృషి చెయ్యడమె ఆయ నకు నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, నరసింహ, రాజు సిఐటియు నాయకులు రాము, నారాయణ,రాజశేఖర్,రామకృష్ణ,విద్యార్థి సంఘం నాయకులు జయబాబు,అఖిఫ్,రాజు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గోపాల్,అరవిందు,శంకరమ్మ,తులసమ్మ,రమ ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



# జీఓ నెంబర్ 36 ప్రకారం వేతనాలు అమలు చేయాలి

– పంగనామాలతో మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన – హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు




**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేయడాన్ని నిరసిస్తూ సిఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం పంగనామాలు పెట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు ఇవ్వాలని,షరతులు లేకుండా మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని,ఆరునెలలు వేతనం బకాయి ఉన్న డైలీ వేజ్ కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని,ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం రూ.21 వేల నుండి రూ.24,500 చెల్లించాలని కోరుతుంటే రాష్ట్ర ప్రభుత్వం రూ.15,000 నుండి రూ.18,500 కు రూ.18 వేలు నుండి రూ.21, 500, రూ.21 వేల నుండి రూ.24,500కు పెంచుతూ ఇంజనీరింగ్ కార్మికులకు వర్తించే విధంగా జీవో ఇచ్చిందని ఇదే అత్యంత మోసపూరితమని ప్రకటించారు.కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం కేటగిరి ద్వారా విభజన చేయకుండా,కనీస వేతనాలు అమలు చేయ కుండా ,సంక్షేమ పథకాలు ప్రకటనలు చేయడం విడ్డూరమన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో మున్సి పల్ కార్మికులు పోరాడుతున్న సందర్భంలో ప్రస్తుత పాలక పార్టీలైన తెలుగుదేశం, జనసేన, మున్సిపల్ కార్మికులకు సంఘీభావం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉండి కార్మికులకు మోసం చేయడాన్ని ప్రజలు సహించరన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మున్సిపల్ కార్మికులకు అందరికీ జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించి,సంక్షేమ పథకాలు అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని, బకాయి ఉన్న డైలీ వేజ్ కార్మికులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కార్మికులు ఈ ప్రభుత్వాన్ని ఊడ్చేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నారాయణ,ఖదీర్,రాజశేఖర్మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ నాయకులు రామకృష్ణ,రాజు,గోపాల్,అరవిందు,శ్రీరాములు,రామచంద్ర,చిన్నరెడ్డప్ప,కృష్ణప్ప,లక్ష్మీదేవి,శంకరమ్మ, మంజుల,లక్ష్మమ్మ, తులసమ్మ పాల్గొన్నారు.

# మైనార్టీలకు అన్యాయం జరిగితే సహించను: మాజీ ఎమ్మెల్యే కే శ్రీనివాసులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలో జూలై నెలలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రెండు వర్గాలు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు స్థానిక జిల్లా కోఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్ భాష నివాసంలో రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన ముఖ్యమైన వైసీపీ నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా కొంతమంది సామాజిక వర్గానికి చెందిన నాయకులు మైనార్టీ నాయకులు పట్ల అసభ్యకరంగా మాట్లాడంతో ఈ విషయం పట్ల మనస్థాపం చెందానని తాను ఎప్పుడు మైనార్టీల పక్షపాతినని ఇవి ఇట్లాగే కొనసాగితే మైనార్టీలు ప్రక్కనే తాను ఉంటానని అన్నారు. ముఖ్యంగా పార్టీ కార్యక్రమాలలో అందరూ పాల్గొంటారని కానీ కొంతమంది పనిగట్టుకుని మైనార్టీ నాయకులపై చిందులేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని ఈ విషయాన్ని రాష్ట్ర అధిష్టానం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఆయన మైనార్టీలకు తెలియజేశారు. ఏది ఏమైనాప్పటికీ పార్టీలో పనిచేస్తున్న ఇరువర్గాలు బాధ్యతగా ఉండాలని చిల్లర మాటలు మానుకోవాలని ఆయన సామాజిక వర్గానికి చెందిన ఇరువురిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,కోడూరు మైనార్టీకి చెందిన కరిముల్లా, మజీబ్, శెట్టిగుంట షఫీ, అనంతరాజుపేట షఫీ, చెన్నరాజుపోడుకి చెందిన రఫీ తో పాటు పలువురు వైసిపి మైనార్టీలు అన్వర్ భాష కుటుంబానికి మద్దతు పలికారు.